


మందలో ఒకరిగా ఉండకు
వందలో ఒకరిగా ఉండటానికి
ప్రయత్నించు

Dr.PRK
# పవర్
పోరాడితే పోయెదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం



రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 337 | మంగళవారం 8 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4

## తెలంగాణలో కోటి ఓట్ల
# తొలగింపునకు కుట్ర

### సీఎం రేవంత్ రెడ్డి

- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ
- కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు

హైదరాబాద్, పవర్ న్యూస్



తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవుతోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్

మిగతా 2లో

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు..
### కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

2

- తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి ఛైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య



## తెలంగాణలో మళ్లీ వర్షాలు..
# 20 జిల్లాలకు అలర్ట్ జారీ

- తెలంగాణలో మళ్లీ ప్రారంభమైన వర్షాలు
- రాష్ట్రంలోని 20 జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక
- హైదరాబాద్ సహా 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం





## ఉద్యోగాల పేరుతో మోసం
### ప్రముఖ యూట్యూబర్ నందన అరెస్ట్

- లుకౌట్ నోటీసులు ఉండటంతో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- లండన్‌లో ఉద్యోగాల పేరిట డబ్బు వసూలు చేశారన్న ఆరోపణలు
- ఇబ్రహీంపట్నం పోలీసులకు నందనను అప్పగించిన అధికారులు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2



### సర్పంచ్‌లకు మంత్రి సీతక్క గుడ్ న్యూస్..
## త్వరలో కొత్త బిల్లు!
ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ విధానంలో మార్పులు

2

## మహిళా పోలీసుల ముందు బట్టలిప్పిన హరీశ్ రావు..
### పోలీస్ గొంతు పట్టిన కేటీఆర్.. బలుపు తగ్గించుకోండి! డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

(హన్మకొండ -- పవర్):



మాజీ మంత్రి హరీష్ రావు ప్రవర్తించిన తీరు అత్యంత విచారకరమని, తీవ్ర విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. మహిళా పోలీసుల ముందే షర్టులు, బనీయన్లు విప్పేసి అర్ధనగ్న ప్రదర్శన చేయడం ఏ రకమైన సంస్కారమని ప్రశ్నించారు. మెడలోని చైన్ తీసుకుని జేబులో వేసుకోవడం ఏ రకమైన పద్ధతి అని నిలదీశారు.సమాజానికి ఎలాంటి నాయకులు కావాలి? మహిళా సోదరీమణులను, మహిళా పోలీసులను అవమానపరిచేలా ఇలా శరీరాలను చూపిస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు ఇప్పటికైనా బుద్ధి, జ్ఞానం తెచ్చుకోవాలని హితవు పలికారు. ఒకవైపు కేటీఆర్ పోలీసుల గొంతు పట్టుకుంటే, మరొకవైపు హరీష్ రావు పోలీసుల తడక చూస్తా అనడం వారి అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. చట్టాన్ని, పోలీసు వ్యవస్థను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని స్పష్టం చేశారు.మహిళా పోలీసుల ముందు షర్టు, బనీయన్ తీసేసి అర్ధనగ్న ప్రదర్శన చేసిన విధానాన్ని రాష్ట్ర ప్రజలంతా చూశారని తెలిపారు. రాష్ట్రంలోని అక్కాచెల్లెళ్లందరూ బీఆర్ఎస్ నాయకుల నిజస్వరూపాన్ని గమనించాలని కోరారు. ఒకరు సొంత చెల్లెలినే బయటకు వెళ్లగొడితే, ఇంకొకరు బహిరంగంగా మహిళల ముందు ఇలాంటి ప్రదర్శనలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందరి ముందే ఇలా ప్రవర్తిస్తున్నారంటే వీరి నైజం ఎలాంటిదో మహిళా సోదరీమణులు ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు

# తెలంగాణలో మళ్లీ వర్షాలు..
# 20 జిల్లాలకు అలర్ట్ జారీ

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణలో వర్షాలు మళ్లీ పుంజుకున్నాయి. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక ప్రకటన చేస్తూ.. రాజధాని సహా ఆరు జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్', మరో 14 జిల్లాలకు 'యెల్లో అలర్ట్' జారీ చేసింది.
వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. మేడ్చల్, నల్లగొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక రాజధాని హైదరాబాద్‌లో మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదం ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతోంది.

# సర్పంచ్‌లకు మంత్రి సీతక్క గుడ్ న్యూస్.. త్వరలో కొత్త బిల్లు!

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణలోని సర్పంచ్‌లకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీపికబురు అందించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన నిధులు నేరుగా సర్పంచులకే అందేలా త్వరలోనే అసెంబ్లీలో నూతన బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ మార్పు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆమె హామీ ఇచ్చారు.హైదరాబాద్ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో ఆదివారం 'సమర్థవంతమైన నాయకత్వం ద్వారా గ్రామ ప్రగతి' అనే అంశంపై సర్పంచుల కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉప సర్పంచులకు చెక్ పవర్ కల్పిస్తూ తీసుకువచ్చిన చట్టం వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, నిధుల విషయంలో ఎదురవుతున్న అవరోధాల వల్ల అభివృద్ధి పనులు ఆగకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సర్పంచులను ఉద్దేశించి మంత్రి పలు సూచనలు చేశారు. నాయకులుగా విమర్శలను, ఒత్తిళ్లను తట్టుకుని మానసికంగా దృఢంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కేవలం మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, ప్రజల్లో నైతిక విలువలను పెంపొందించడంపై కూడా దృష్టి సారించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన తొమ్మిది రకాల ఆదర్శ గ్రామ సూత్రాలను పాటించి, గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని ఆమె సూచించారు.

# తెలంగాణలో 'ఎస్ఐఆర్' గడువు మరోసారి పొడిగింపు

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది.గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిష్కరించిన అనంతరం నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ నిర్ణయంతో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారికి, అలాగే జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలనుకునే వారికి అదనపు సమయం లభించినట్లయింది.

# ఉద్యోగాల పేరుతో మోసం: ప్రముఖ యూట్యూబర్ నందన అరెస్ట్

హైదరాబాద్, పవర్ న్యూస్

ప్రముఖ యూట్యూబర్ నందనను శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు పెండింగ్‌లో ఉండటంతో విమానాశ్రయంలో ఆమెను గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు.వివరాల్లోకి వెళితే.. నందన, ఆమె భర్త కలిసి లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో భాగంగానే ఆమెపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి.ఈ క్రమంలో సోమవారం శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన నందనను ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించి, ఎయిర్‌పోర్ట్ పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని, కేసు విచారణ చేస్తున్న ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

మొదటిపేజీ తరువాయి

స్పందించడం లేదని మండిపడ్డారు.

## కొడంగల్‌లో 81 వేల ఓట్లు

తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు.బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

## సారంపల్లి సేవలు చిరస్మరణీయం

రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు.కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

హైదరాబాద్, పవర్ న్యూస్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శాసనసభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. స్పీకర్‌ను గౌరవించడం చట్టసభల కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతిపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానమని అన్నారు.బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటిస్తుందని, దాన్ని తమ చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు.తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశానని, చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు.మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్న తర్వాతే బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

# ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే గౌరవం ఇదేనా..?

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

ఇటీవల ఉత్తరాఖండ్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటన అనంతరం జరిగిన 'ప్యూరిఫికేషన్' ఘటనను కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలోని ఏఐసీసీ ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల సమావేశంలో 'ప్యూరిఫికేషన్' ఘటనపై చర్చించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కూడా కోరినట్లు చెప్పారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 32 మంది కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ ఎంపీల కోసం ప్రత్యేకంగా ఒక ఫోరంను ఏర్పాటు చేశారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

(హైదరాబాద్ -- పవర్):
ఆటో కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆటో ఛార్జీల పెంపునకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఇందుకోసం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఆధారంగా త్వరలోనే ఛార్జీల పెంపును అమలు చేస్తామని వెల్లడించారు.?టిజిఎస్ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలు నడుపుతారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, ఇది పూర్తిగా దుష్ప్రచారం మాత్రమేనని మంత్రి తేల్చిచెప్పారు. ఓలా, ఉబర్, రాపిడో తరహాలో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ప్రత్యేక యాప్‌ను తీసుకురావడానికి ఐటీ శాఖతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్‌లోని 18,766 ఆటోలకు రెట్రోఫిట్‌మెంట్ కోసం ఒక్కో ఆటోకు రూ. 1.50 లక్షల చొప్పున



ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు.ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై క్యాబినెట్‌లో చర్చించి, త్వరలోనే శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఆటో కార్మికుల ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దగ్ధం

## వెంటనే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్

(హనుమకొండ -- పవర్):
దళిత సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై తీవ్ర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టాయి.జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అరూరి సాంబయ్య ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అంబేద్కర్ జంక్షన్ వద్దకు చేరుకుని ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతల వైఖరిపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని, స్పీకర్ చైర్‌ను అవమానించేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని మచ్చ అని మండిపడ్డారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని స్పష్టం చేశారు. తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని, ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు సుబేదారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎమ్మెల్సీ తాతా మధుపై కేసు నమోదు



చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థను అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, మేర సంఘం చైర్మన్ వెంకటరాజం, ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక అనిల్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, లీగల్ సెల్ చైర్మన్ తోట రాజ్ కుమార్, మైనారిటీ సెల్ చైర్మన్ అజీజ్ ఉల్లా బేగ్, ఐఎన్‌టీయూసీ నాయకులు కూర వెంకట్, మీడియా సెల్ ఇంఛార్జ్ మార్న విజయ్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమన్నారాయణ, జక్కుల రవీందర్, మామిండ్ల రాజు, బోడ దిన్న, నసీం జహాన్, నాయకులు అంబేద్కర్ రాజు, అంకుష్, కార్తీక్, సమత, రహీమున్నీసా మరియు డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

## వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్

(వరంగల్ -- పవర్):
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ డిమాండ్ చేశారు. టిపిసిసి పిలుపు మేరకు వరంగల్‌లోని పోచమ్మ మైదాన్ సెంటర్‌లో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్‌తో కలిసి కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, ఒక దళిత బిడ్డ అత్యున్నతమైన శాసనసభ స్పీకర్ స్థానంలో కొనసాగుతుండగా, ఆయనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అహంకారంతో అనుచిత వ్యాఖ్యలు చేయడం



తీవ్రంగా ఖండించదగిన విషయమని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ తెచ్చేలా ఉందన్నారు.దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని పదేళ్లు మోసం చేసిన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు దళిత వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్‌గా ఉండటాన్ని తహతహలాడుతూ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. తాతా మధు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటనే సమాధానం చెప్పాలని, పార్టీ నుండి ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు స్పీకర్‌కు, ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ డివిజన్, మండల, అనుబంధ సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలను ఖండించిన కూడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి



(వరంగల్ -- పవర్):
గౌరవ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా) చైర్‌పర్సన్ గుండు సుధారాణి తీవ్రంగా ఖండించారు. ప్రజాక్షేత్రంలో ప్రజాప్రతినిధులు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని ఆమె హితవు పలికారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించిన విషయంలో ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తక్షణమే స్పందించి, సదరు ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని గుండు సుధారాణి డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇటువంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తున్నామని స్పష్టం చేశారు.

# స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే

## వరంగల్ డిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ పసునూరి భాస్కర్



పవర్ న్యూస్
రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని వరంగల్ డీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ పసునూరి భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ప్రజాక్షేత్రంలో ప్రజాప్రతినిధులు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదన్నారు.దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించిన విషయంలో ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తక్షణమే స్పందించి, ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇటువంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.



# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు

ఎమ్మెల్సీ తాతా మధుపై సుబేదారి పిఎస్‌లో ఫిర్యాదు

(హన్మకొండ - పవర్):
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారి సూచనల మేరకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు సోమవారం హన్మకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్సీ తాతా మధుపై అధికారికంగా ఫిర్యాదు చేశారు.
?స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరంగా ఉన్నాయని, అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న ప్రజాప్రతినిధి గౌరవానికి తీవ్ర భంగం కలిగించేలా ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు తమ ఫిర్యాదులో స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యంగా మాట్లాడిన ఎమ్మెల్సీపై తక్షణమే విచారణ చేపట్టి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ స్థానానికి ఉన్న గౌరవాన్ని కించపరిచేలా వ్యక్తిగత దూషణలకు దిగడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఈ సందర్భంగా నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన సుబేదారి పోలీసులు, అంశాన్ని పరిశీలించి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం విష్ణు ప్రసాద్, పోలేపాక బుచ్చిరెడ్డి, రఫీ, పాషా, నాయిని లక్ష్మారెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్పీకర్‌పై తాత మధు చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో వాడివేడి చర్చ

ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యలు ముమ్మాటికీ కుట్రనే అన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

(హైదరాబాద్ -- పవర్):



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై అసెంబ్లీలో వాడివేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, స్పీకర్‌ను ఉద్దేశించి తాతా మధు చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ కుట్రలో భాగమేనని తీవ్రంగా మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు తమ దొరతనం, దొర అహంకారాన్ని దించాలని హితవు పలికారు.
స్పీకర్ గారిని అవమానించిన సదరు సభ్యుడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. తాతా మధు వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఏ-1 గా, కేటీఆర్, హరీష్ రావులను ఏ-2, ఏ-3 లుగా చేర్చాలని స్పష్టం చేశారు. బీఎన్ఎస్ యాక్ట్ 16/2 కింద కేసు నమోదు చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ యాక్ట్, 196, 197 యాక్టులను కూడా చేర్చాలని కోరారు. అదేవిధంగా పోలీసులపై బీఆర్ఎస్ నాయకులు ప్రవర్తించిన తీరుపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు డిమాండ్ చేశారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రీతమ్ నాగరి మాతృమూర్తి దశదినకర్మ



పరామర్శించి తీవ్ర సానుభూతి తెలిపిన డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల

(నల్గొండ -- పవర్):
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల.. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రీతమ్ నాగరి గారి మాతృమూర్తి దివంగత వసంత రాణి గారి దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ప్రీతమ్ నాగరి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. దివంగత వసంత రాణి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి



ఈ తీరని లోటును తట్టుకునే శక్తిని ఇవ్వాలని పెరుమాండ్ల తన సానుభూతి సందేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు.

# స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు దుర్మార్గం

హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

(వరంగల్ -- పవర్):
తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలకు నిరసనగా నేడు హసన్‌పర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రేణిగుంట్ల అశోక్, డివిజన్ అధ్యక్షులు నేదునూరి సునీల్, పుట్ట తిరుపతి ఆధ్వర్యంలో భారీ ధర్నా, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
?ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. అత్యున్నతమైన స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిపై బాధ్యతారాహిత్యంగా, అవమానకరంగా మాట్లాడటం బీఆర్ఎస్ పార్టీ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. తాతా మధు తక్షణమే స్పీకర్ గారికి, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి తన సంఘీభావం ప్రకటించానని తెలిపారు. స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, రాజ్యాంగ వ్యవస్థను, శాసనసభ గౌరవాన్ని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.



?ఒక అట్టడుగు వర్గాల బిడ్డ, దళిత బిడ్డ శాసనసభ స్పీకర్‌గా ఉంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు రాకుండా ఉంటారని, కానీ ఆయన పార్టీకి చెందిన నాయకులు మాత్రం బయటకు వచ్చి డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఆయనను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తన పార్టీకి చెందిన ఎమ్మెల్సీ రాజ్యాంగ పదవిని అవమానించేలా మాట్లాడినా కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుల వైఖరిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.
?ఈ నిరసన కార్యక్రమంలో బాల్వంచ్ అధ్యక్షులు జిన్నపురెడ్డి రుద్వేద్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కిరణ్, సురేందర్ రెడ్డి, ఇలయ్య, డీసీసీ నాయకులు బుచ్చిరెడ్డి, రవీందర్, మధు, సురేష్, రాజు, వెంకన్న, మహిళా నాయకురాలు పల్లెపు అనూష తదితరులు పాల్గొన్నారు

# స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి ‘తెలంగాణ పబ్లిక్ స్కూల్’



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధన్యవాదాలు

(స్టేషన్ ఘన్‌పూర్ -- పవర్):

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి ‘తెలంగాణ పబ్లిక్ స్కూల్’ కేటాయించడం పట్ల మాజీ ఉప ముఖ్యమంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి ఈ పాఠశాలను మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ధర్మసాగర్ మండలం నారాయణగిరి ప్రభుత్వ పాఠశాలను ‘తెలంగాణ పబ్లిక్ స్కూల్’గా ఎంపిక చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నారాయణగిరి ప్రభుత్వ పాఠశాలను సుమారు 10 కోట్ల రూపాయల వ్యయంతో కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ పబ్లిక్ స్కూల్ ద్వారా ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.నియోజకవర్గంలో అధికంగా ఉన్న పేద, ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు బలహీన వర్గాల పిల్లలకు ఆధునిక మౌలిక వసతులతో కూడిన ఉచిత, నాణ్యమైన విద్యను అందించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా అన్ని రకాల ఆధునిక సదుపాయాలతో చదువుకునే అవకాశం లభిస్తుందని, ఇది నియోజకవర్గ విద్యా రంగంలో ఒక విప్లవాత్మక మార్పు అని కొనియాడారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంపై ఉన్న ప్రేమతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేటాయించినందుకు నియోజకవర్గ ప్రజల తరపున, విద్యార్థుల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి



వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

(వరంగల్ -- పవర్):

పండుగలు, జాతరలు, ఊరేగింపుల సమయంలో భారీగా ప్రజలు గుమిగూడినప్పుడు శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహించడంతో పాటు, ప్రజల పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు. సమన్వయంతోనే శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.

మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో సోమవారం “భారీ జనసందోహాల నిర్వహణ” పై నాలుగు రోజుల శిక్షణ తరగతులను సీపీ ప్రారంభించారు. ఈ శిక్షణలో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు కలిపి మొత్తం 43 మంది పోలీస్ శిక్షకులు పాల్గొంటున్నారు. తరగతి గదుల్లో బోధనతో పాటు ప్రాక్టికల్ శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో పనిచేయడం, ఉద్రిక్తతలను అదుపు చేయడం, ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలిగే అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు తమ తమ జిల్లాల్లోని పోలీస్ యూనిట్లలో సిబ్బందికి శిక్షణ అందిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, శ్రీనివాస్, సీటీసీ ఏసీపీ రమణబాబు, ఆర్ఐలు సింహాచలం, శ్రీనివాస్, ఇన్ స్పెక్టర్ సూర్యప్రసాద్ తో పాటు శిక్షణ కేంద్రం పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పవర్ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఇర్సడ్ల వంశీకృష్ణ

# జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి ములుగు జిల్లా కో-కన్వీనర్‌గా బండారి మధుకర్ నియామకం

ములుగు జిల్లా, పవర్:

జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి ములుగు జిల్లా కో-కన్వీనర్‌గా ప్రముఖ జర్నలిస్ట్ బండారి మధుకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కో-కన్వీనర్ గాడిపెల్లి మధు నియామక ఉత్తర్వులను జారీ చేశారు.

ఈ సందర్భంగా బండారి మధుకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ములుగు జిల్లా కో-కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన ఉమ్మడి వరంగల్ జిల్లా కో-కన్వీనర్ గాడిపెల్లి మధుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, అవినీతి నిర్మూలనకు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. బాధ్యతలను చిత్తశుద్ధితో, నిబద్ధతతో నిర్వహిస్తానని పేర్కొన్నారు.



ములుగు జిల్లా కో-కన్వీనర్‌గా బండారి మధుకర్ ఎంపిక కావడంపై పలువురు జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# బ్లాక్ శారీలో బ్యూటీ బ్లాస్ట్



బ్లాక్ శారీలో మెరిసిపోతున్న ప్రియా ప్రకాశ్ వారియర్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. సంప్రదాయ చీర కట్టులోనూ స్టైలిష్‌గా కనిపిస్తూ ఆమె చూపు తిప్పుకోనివ్వని అందంతో అలరించింది.

# రాధగా శ్రీలీల

## సంప్రదాయ డ్రస్‌లో ముద్దుగుమ్మ..

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రీలీల మరోసారి తన అందంతో అభిమానులను కట్టిపడేసింది. తాజాగా సంప్రదాయ దుస్తుల్లో రాధను తలపించేలా కనిపించిన ఆమె ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.గులాబీ రంగు డిజైనర్ లెహంగా, రంగురంగుల ఎంబ్రాయిడరీతో కూడిన దుస్తులు, సంప్రదాయ ఆభరణాలు ఆమె లుక్‌కు మరింత ఆకర్షణను తెచ్చాయి. జడలో గులాబీ పువ్వులు, నుదుటిన తిలకం, సింపుల్ మేకప్‌తో శ్రీలీల మరింత అందంగా మెరిసింది.చేతిలో పూలతో అలంకరించిన కుండను పట్టుకుని ప్రకృతి మధ్యలో ఇచ్చిన పోజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ వేషధారణ, పూల అలంకరణ, సహజమైన చిరునవ్వుతో అచ్చం రాధను తలపించేలా కనిపించిన శ్రీలీల ఫొటోలు ప్రస్తుతం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.






# గోల్డెన్ గర్ల్ మడోన్నా!

## ఎలిగెన్స్‌కు కొత్త నిర్వచనం!

దక్షిణాది సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి మడోన్నా సెబాస్టియన్ తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే ఈ భామ.. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫొటోలు, ఫ్యాషన్ లుక్స్‌ను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. తాజాగా మడోన్నా సెబాస్టియన్ గోల్డ్ కలర్ డ్రెస్‌లో మెరిసిపోతూ దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో ఆమె ఇచ్చిన పోజులు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గోల్డెన్ డ్రెస్‌కు తగ్గట్టుగా సింపుల్ మేకప్, ఆకర్షణీయమైన స్టైలింగ్‌తో మడోన్నా మరింత అందంగా కనిపించింది. సహజమైన చిరునవ్వుతో పాటు ఆమె చూపుల్లోని కాన్ఫిడెన్స్ ఫొటోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎలాంటి అతిశయోక్తి లేని స్టైలింగ్‌తోనే గ్లామరస్‌గా కనిపిస్తూ నెటిజన్ల దృష్టిని తనవైపు తిప్పుకుంది.. ఈ ఫొటోలను చూసిన అభిమానులు కామెంట్లతో ప్రశంసలు కురిపిస్తున్నారు. 'గోల్డెన్ గర్ల్', 'ఎలిగెంట్ బ్యూటీ', 'స్టన్నింగ్ లుక్' అంటూ సోషల్ మీడియాలో ఆమెపై అభిమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మడోన్నా సెబాస్టియన్ లేటెస్ట్ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారి సందడి చేస్తున్నాయి.

# కిల్లర్ పోజులతో రాశీ ఖన్నా!

## స్టైలిష్ లుక్‌తో రాశీ హల్‌చల్

రాశీ ఖన్నా బ్లాక్ బాడీసూట్‌లో మెరిసిపోతూ మరోసారి తన గ్లామర్ ఫొటోషూట్‌తో అభిమానులను ఆకట్టుకున్నారు. స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో ఇచ్చిన కిల్లర్ పోజులు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డీప్ నెక్ డిజైన్, ఫిగర్‌ఫిట్టింగ్ బాడీసూట్‌తో ఆమె లుక్ మరింత ఆకర్షణీయంగా కనిపించింది.సింపుల్ మేకప్, స్టైలిష్ హెయిర్‌స్టైల్‌తో రాశీ తన లుక్‌కు మరింత అందాన్ని జోడించారు. కాన్ఫిడెంట్ ఎక్స్‌ప్రెషన్స్, భిన్నమైన పోజులు ఫొటోషూట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఫొటోలను చూసిన అభిమానులు లైకులు,కామెంట్లతో ప్రశంసలు కురిపిస్తున్నారు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే రాశీ ఖన్నా.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి నెటిజన్ల దృష్టిని ఆకర్షించారు.





# సింపుల్‌గా.. సూపర్‌గా!

## సారా స్మైల్ మ్యాజిక్!

ధురంధర్' చిత్రంతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన నటి సారా అర్జున్ సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటోంది. తాజాగా ఆమె 'హ్యాపీ ఫేస్' అంటూ క్యాప్షన్‌తో కొన్ని ఫొటోలను షేర్ చేయగా.. అవి నెట్టింట వైరల్‌గా మారాయి.ఈ ఫొటోల్లో సారా సహజమైన చిరునవ్వు, సింపుల్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఎలాంటి ఆర్భాటం లేకుండా కనిపించినా ఆమె సహజ అందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో నెటిజన్లు హార్ట్ ఎమోజీలతో పాటు 'చాలా క్యూట్‌గా ఉన్నావు', 'ఈ హ్యాపీ ఫేస్ చాలా బాగుంది' అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.బాలనటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న సారా ప్రస్తుతం హీరోయిన్‌గా కూడా తనదైన ముద్ర వేస్తోంది. సినిమాలతో పాటు ఫొటోషూట్స్,ట్రావెల్ మూమెంట్స్‌ను సోషల్ మీడియాలో పంచుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతోంది. ప్రస్తుతం ఆమె షేర్ చేసిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

# చూపులన్నీ ఆమెవైపే!

## ప్రీ రిలీజ్‌లో మీనాక్షి మ్యాజిక్..

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న నటి మీనాక్షి గోస్వామి తాజాగా 'మహేంద్రగిరి వారాహి' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సందడి చేశారు. చిత్ర బృందంతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె.. తన స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రీ రిలీజ్ వేడుకలో మీనాక్షి గోస్వామి ప్రత్యేకంగా కనిపించేలా ట్రెండీ అవుట్‌ఫిట్‌లో మెరిశారు. ఈ సందర్భంగా కెమెరాలకు పోజులిస్తూ, చిరునవ్వులతో ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈవెంట్‌కు సంబంధించిన ఆమె ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.సినిమా గురించి మాట్లాడుతూ చిత్రంపై ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయని, 'మహేంద్రగిరి వారాహి' ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని చిత్ర బృందం పేర్కొంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణులు సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మీనాక్షి గోస్వామి లుక్‌పై నెటిజన్లు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. సింపుల్‌గా ఉన్నా చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు', 'ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఆమెకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియా వేదికలపై చక్కర్లు కొడుతున్నాయి.

